# శేఖర్ కు నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు -2024



**హైదరాబాద్,సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు–2024 ను ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ పేదవారికి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేబీసీ శేఖర్ కు 2024 వ సంవత్సరానికి ఢిల్లీకి చెందిన ఆదిలీలా ఫౌండేషన్ వారు బుధవారం రాత్రి హైదరాబాద్ సుందరయ్య కళా నిలయంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో అందించారు. జాతీయ స్థాయిలో ఆ సంస్థ నిర్వహించిన పురస్కారాల్లో విజయవాడకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి కే. భాస్కర్ చంద్ర శేఖర్ వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో పేదవారికి విస్తృతంగా సేవలు అందిస్తున్నందుకు నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు–2024 వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల నిర్వహణతోపాటు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను రక్షించుట, పేదవారిని ఆదుకోవడం, అనాధ ఆశ్రమాలకు వెళ్లి వారికి పండ్లు అందించడంతోపాటు నేను చేయగలిగినంత సహాయం చేయటంలో నాకు ఎంతో తృప్తి, ఆనందం ఉంటుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా అలవాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హైకోర్టు జడ్జి మరియు హక్కుల కమిషన్ చైర్మన్ గౌరవనీయ జస్టిస్ మందడి కృష్ణా రెడ్డి హాజరై అవార్డు అందించటం సంతోషంగా ఉందని, నా బాధ్యతను ఇంకా పెంచిందన్నారు.

# సామాన్యులకు ఒక న్యాయం!!

- సంపన్నులకు ఇంకో న్యాయమా...?
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం



మున్సిపాలిటీ పరిధిలో సామాన్యులకు ఒక న్యాయం సంపన్నులకు ఇంకో న్యాయం అన్నట్లుగా మున్సిపల్ అధికారుల వ్యవహారశైలి ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు.గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా 30వ వార్డు మధురబస్తీలో అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ సెల్లార్ నిర్మాణం విషయంలో తమ పార్టీ ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా తూతూమంత్రంగా నోటీసులు జారీ చేయడం తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదని విమర్శించారు.తదుపరి చర్యల కోసం టాస్క్ ఫోర్స్ కమిటీకి లేఖరాసి చేతులు దులుపుకున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.కావాలని జాప్యం చేస్తూ పరోక్షంగా అక్రమ నిర్మాణం చేపడుతున్న వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు.జాతీయ రహదారిపై ఇసుక,కంకర పోసి పాదచారులు,వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై,అధికారుల వ్యవహారశైలి పట్ల స్థానిక ఎంఎల్ఏ సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.అధికారుల తీరుకు నిరసనగా త్వరలో మున్సిపల్ కార్యాలయం ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,సమీర్,నిఖిల్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 30 వేల రూపాయలు విరాళం అందించిన చంద్రమౌళి

**కృత్తివెన్ను సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను : విజయవాడ



వరద బాధితులకు తన వంతు సాయంగా ఉదార మనసుతో వరద బాధితులను ఆదుకునే నిమిత్తం 30 వేల రూపాయలను, కృత్తివెన్ను మండలం, గరిశపూడి గ్రామపంచాయతీకి చెందిన కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, తిరుమల శెట్టి చంద్రమౌళి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ సమక్షంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు తన సొంత నిధులతో విరాళాన్ని అందించరు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, చెన్నకేశవ, పిన్నింటి రాంబాబు, లక్ష్మణ నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు. మానవతా దృక్పథంతో, ఉదార స్వభావంతో బాధితులను ఆదుకునేందుకు తన వంతు సాయం అందించిన చంద్రమౌళిని ముఖ్యమంత్రి అభినందించడం జరిగింది.

In the Court of
XII Addl. District Judge,
Vijayawada
O.S. No. 24/2023
Between :-
Kopparapu Ravindra
.... Plaintiff
And
(1). Bommareddy Jagadeeswara Reddy,
S/o. Siva Satyanarayana,
Madhuranagar,
Vijayawada.
(2). Sanka Panduranga Rao
(3). Sanka Aruna Kumari
(4). Uppala Venkata Prasad
(5). Kothamasu Brahmanandam
(6). Sanka Lakshmi Ganesh
... Defendants

The 1st Defendant in the above case take notice that the above case is posted to Dt. 23-09-2024 and you are hereby informed to appear before the Hon'ble Court on Dt. 23-09-2024 at 10-30 A.M. either in Person or through Advocate. If you fail to attend, the Hon'ble Court on that day, the case will be disposed exparte against you.

(By Order of the Hon'ble Court)
**Ch. Damodara Rao**
Advocate for Plaintiff
Vijayawada.
Cell No. : 9393999545
12-9-2024

## వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్12 (వార్తాప్రభ)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నూజివీడు ఎమ్మెల్యే, మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ మండలం పల్లెర్లమూడి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని సుబ్బరాజు కాలనీ,అరుణోదయ నగర్ ,సుందరయ్య దిబ్బ తదితర ప్రాంతాల్లోని వరద ముంపు భాధితులైన 1200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఏర్రబోతు రమణారావు,8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి , సామాజిక వేత్త విజయలక్ష్మి ,హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమదల రమేష్, పల్లెర్లమూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమదల సత్యనారాయణ ,దావులూరి కృష్ణ మోహన్ , బెజవాడ శ్రీనివాసరావు, పర్వతనేని ప్రసాద్, యనమదల వాసు,బడిపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వరద ప్రభావిత ప్రాంత కస్టమర్లకు బజాజ్ అలియంజ్ సహాయం

**కడప: సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు. బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయిందన్నారు. కస్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన సమర్థవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందన్నారు. కస్టమర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడిందన్నారు. అవాంతరాలు లేకుండా క్లెయిమ్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్–ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, సులభమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియంజ్ తన కస్టమర్లకు షేర్ చేసిన ఎస్ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

# బిజెపి సభ్యత్వ నమోదుకు పార్టీ శ్రేణులకు పిలుపు

- తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు



**విస్సన్నపేట సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గస్థాయి లో బిజెపి సభ్యత్వ నమోదు చురుకుగా సాగించాలని బిజెపి శ్రేణులకు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం భారీగా జరుగుతోందని ఎన్టీఆర్ జిల్లాలో ఆస్నా తుఫాను ప్రభావంతో జిల్లా మొత్తం ముంపుకి గురవడం వల్ల వరద బాధితుల సేవలో బిజెపి సంపూర్ణంగా నిమగ్నమవ్వడం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి గారి సలహా సూచనలతో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం తిరిగి నియోజకవర్గ స్థాయిలో గ్రామ గ్రామాన ప్రారంభించాలని ఆయన నియోజకవర్గ స్థాయి సమావేశంలో చెప్పారు.ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా అడ్డూరి శ్రీరామ్ సారథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ బలోపేతమయిందని నాయకుడు అంటే అడ్డూరి– అడ్డూరి అంటే నాయకుడు అన్నట్లుగా నాయకత్వానికి బ్రాండ్ అంబాసిడర్ గా పని చేస్తూ కార్యకర్తలందరినీ కలుపుకొని పోవడం ద్వారా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో సృజన చౌదరి గెలిపించుకోవడం జరిగిందని ఇది అందరికీ ఆనందదాయకమని ఆయన అన్నారు.ఎన్టీఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి పోలే శాంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యమని రాష్ట్రానికి మన ప్రధాని నరేంద్రమోడీ సహాయ సహకారాలు అనన్య సామాన్యమైనమని ఆయన నాయకత్వంలో దేశంలో బిజెపి బలోపేతం అయిందని రాష్ట్రంలో కూడా పుంజుకుందని మనతో కలిసి వచ్చే వారిని కలుపుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా చేయాలని ఎన్టీఆర్ జిల్లా బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జోనల్ ఇన్చార్జి తేనేటి ఇమ్మానియేల్, ఏ కొండూరు మండల నాయకులు బాణావతు గాంధీ, ఎస్వి నరసింహారావు, విస్సన్నపేట మండల నాయకులు తోకలో సుమశంకర్, అబ్బినేని బాబు, గంగిశెట్టి మధు, గంపలగూడెం మండల నాయకులు గోపాలకృష్ణ, సూర్య ప్రకాష్, తిరువూరు టౌన్ నాయకులు నల్లగట్ల సతీష్, గద్దె అశోక్, కొంగర రామారావు, పగిడిపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళే నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ముంపు బాధితులకు ఆహారం అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో బుడమేరు వరద ముంపు బాధితులకు, పేదలకు అన్నసమారాధన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలవమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని వరద బాధితులకు,పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 31నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఐతే బుడమేరు వరద ముంపు అందరిని బాధితులను చేసిందని అన్నారు. తనకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు, వరద బాధితులకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తాని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి, ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో వరద బాధితులకు కిట్స్ పంపిణీ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వరద బాధితులకు మేము సైతం అంటూ గత పది రోజులుగా 50,000 వేల మంది వరద బాధితులకు అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ దారా కరుణశ్రీ , సభ్యులు, శ్రీజ హెల్పింగ్ హాండ్స్, హైదరాబాద్ వారు, పూర్ణ ఎం ఈవెంట్స్ అందరూ కలిసి వారికి సహాయ సహకారాలు అందజేశారు.. గురువారం అమృత హస్తం ఆధ్వర్యంలో భవానిపురం చెరువు సెంటర్ నందు 300 మందికి కిట్లు పంపిణీ చేయడం జరిగింది.. కిట్లో స్టీల్ గ్లాసు, కంచం, దుప్పటి, టవలు, వాటర్ బాటిల్, బన్ను, చిప్స్ ప్యాకెట్, బిస్కెట్ ప్యాకెట్ అందించారు.విజయవాడలో వరదలు వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ప్రతిరోజు అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ రాణి గారి తోట, స్వాతి థియేటర్ వైపు, లేబర్ కాలనీ, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, వాంబే కాలనీ, సింగ్ నగర్, ఇలా చాలా ప్రదేశాలలో అవసరమైన వారికి పాలు, పెరుగు, బిస్కెట్లు, రసగుల్ ప్యాకెట్లు, బన్నులు, చిప్స్, దుప్పట్లు, పెరుగు, లస్సి, బట్టర్ మిల్క్, వాటర్ బాటిల్స్, బిర్యానీ, పుల్కాలు, ఆహారాన్ని 50 వేల మందికి పైనే వరద బాధితులకు సహాయ సహకారాలు అందించిందని కరుణశ్రీ తెలిపారు. 81 నెలల లో 54 లక్షల మందికి పైగా అన్న వితరణ చేసిన సంస్థ అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ నిత్య అన్నదానం. నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అమృత హస్తం చారిటబుల్ ట్రస్టు ప్రెసిడెంట్ దారా కరుణశ్రీ, గుడివాడ కృష్ణ కిషోర్ ప్రోగ్రాం కమిటీ, ఏ ఎస్ ఐ టి నాగరాజ,హెడ్ కానిస్టేబుల్ దుర్గారావుకానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు, పూర్ణ ఎం ఈవెంట్స్, వాలంటీర్లు పాల్గొన్నారు..

# వెల్లటూరులో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**జి.కొండూరు: సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు జి.కొండూరు మండలంలోని వెల్లటూరు గ్రామంలో టీడీపీ యువ నాయకులు పచ్చిగోళ్ళ బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలోని వరద బాధితుల సహాయార్థం వైట్ రేషన్ కార్డు వినియోగ దారులందరికీ గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సరుకుల పంపిణీ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శు లు పజ్జూరు రవి కుమార్(వెంకయ్య), లంక రామకృష్ణ వరప్రసాద్ హాజరయ్యా రు.ఈ సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో 1479 వైట్ రేషన్ కార్డు కలిగిన వినియోగదారులందరికీ నిత్యవసర సరుకులతో కూడిన కిట్లు అందజేశారు.ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం,2 కిలోల ఉల్లిపాయలు,2 కిలో ల బంగాళదుంపలు,ఒక కిలో కంది పప్పు, ఒక కిలో పామ్ ఆయిల్ , ఒక కిలో చక్కెర (పంచదార) అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏల్పూరి సుజానమ్మ,మాదు ఆంజనే యులు, తోట అంజయ్య, సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల్లోని మౌలిక వసతులను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర





**కనిగిరి సెప్టెంబర్ 12 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలోని వెలిగండ్ల కస్తూర్బా పాఠశాలను గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తనిఖీలో భాగంగా అక్కడి సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ట్రాన్స్ఫార్మర్ ఇబ్బంది కారణంగా కరెంటు సరిగా లేదని విద్యార్థినిలు మరియు ఉపాధ్యాయులు సమస్యను తెలుపగా సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిని పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించాలని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా విద్యార్థినులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి తక్షణమే పరిష్కారం చేస్తానని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భరోసా ఇచ్చారు.

# వరసిద్ధి వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి - ఎం విఠల్.



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 12(వార్తాప్రభ):**వరసిద్ధి వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని హనుమాన్ నగర్ అధ్యక్షులు ఎం విఠల్ అన్నారు. గురువారం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో మహదేవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని ఆయన సందర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వరసిద్ధి వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి,పరమేష్ గౌడ్,బాలు యాదవ్,కాశీం యాదవ్, ఎర్రన,నరసింహ చారి, మల్లికార్జున్,కోటేశ్వరరావు,సోపన్ రావు,మల్లేష్ యాదవ్,సతీష్,వెంకటేష్ యాదవ్,లోహిత్,మల్లేష్,మహదేవ్ యూత్ అసోసియేషన్ సభ్యులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

–ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా




**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పత్రికా ప్రకటనలో వివరాలను వెల్లడించారు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా. లాంగ్వేజ్ తెలుగు, జనరల్ సబ్జెక్ట్ కెమిస్ట్రీ విభాగంలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఓసి, బిసి రిజర్వేషన్ కలిగిన దరాఖాస్తుదారులు సంబంధిత లాంగ్వేజ్, జనరల్ సబ్జెక్టులకు పీజీలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విభాగంలో 50 శాతం ఉంటే సరిపోతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు ఈనెల 16లోగా తమ దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. ఇతర సమాచారం కోసం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# శ్రీ బొజ్జ గణపయ్య సేవా సమితి ఆధ్వర్యంలో అన్న సమారాధన





**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 48 వ డివిజన్ కటికల మస్తాన్ వీధిలో శ్రీ బొజ్జ గణపయ్య సేవా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం రాష్ట్ర నాయకులు నాగుల్ మీరా, చెన్నుపాటి శ్రీను, కాంద్రేగుల రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఏటా చక్కగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ అన్న సమారాధనలో తెలుగుదేశం నాయకులు మైలవరపు వీరబాబు, సగురు పిళ్ల రమేష్, వరదా రమేష్ ,కోలా నాగు, తమ్మిన సోమేశ్వరరావు, చొక్కర లక్ష్మణ, విగ్నేష్ స్టూడియో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కుమార్ కు శ్రీ శ్రీ కళావేదిక ప్రశంసా పత్రం



**పోడూరు: సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదిక ఈనెలలో నిర్వహించిన అంతర్జాల కవితా పోటీలో పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం, చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లాబత్తుల సూర్యకుమార్ కవితకు ప్రశంసా పత్రం లభించింది. 'తెలుగుజాతి కీర్తి శిఖరం – ఎన్.టి.ఆర్'. అనే అంశంపై శ్రీ శ్రీ కళా వేదిక నిర్వహించిన కవితల పోటీలో 400 మంది కవులు పాల్గొన్నారు. ఈ పోటీలో సూర్య కుమార్ రచించిన 'తెలుగు జాతి కీర్తి' అనే కవితకు ప్రశంసా పత్రాన్ని శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు డా. కత్తిమండప్రతాప్, కొల్లి రమావతి, ఈశ్వరీభూషణంల ద్వారా అంతర్జాలంలో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ ను మిత్రులు, గ్రామస్థులు అభినందించారు.

# బాధితులందరినీ అన్ని విధాలా ఆదుకుంటాం

– నష్ట పరిహారం అందించేలా కృషి చేస్తా

– ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ సెప్టెంబర్ 12 (వార్త ప్రభ):**–గతంలో ఎన్నో వరదలను చూశామని కాని ఈసారి వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆవేదన వ్యక్తపరిచారు. గురువారం మండలంలోని కంచల ఐతవరం అంబర్పేట గ్రామాలలో అధికారులు కూటమినేతలతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలలో ఎంఎల్ఏ సౌమ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీవ్రమైన తుఫాను బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అధికార యంత్రాంగం అహర్నిశలు పనిచేసి సహాయ చర్యలు కొనసాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు ఈ వయసులోనూ ప్రజల కోసం ఎంతో శ్రమిస్తున్నారని, బాధితులకు అన్ని విధాలా సహాయక చర్యలు అందేలా ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. వరద బాధితులకు 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు వంట నూనె, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి పాయలు, 2 కిలోల బంగాళా దుంపలను రెండు సంచుల్లో వేసి పంపిణీ చేసారు. వరి రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారని ప్రతి రైతుకు నూరుశాతం నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. భారీ వరదలొచ్చిన ప్రతిసారీ అంబారుపేట–ఐతవరం వద్ద జాతీయ రహదారి బ్లాక్ అవుతుందని దీనికి శాశ్విత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో జాతీయ రహదారి ఆరులైన్లుగా విస్తరణ చెందుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఒక బ్రిడ్జి ప్రతిపాదన తీసుకుని చర్యలు చేపట్టనున్నట్లు తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు.

# అభివృద్ధి సంక్షేమం బిజెపి లక్ష్యం

**నందిగామ సెప్టెంబర్ 12 (వార్త ప్రభ):** – రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు 10000 దాటాయని నియోజవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య తెలిపారు. గురువారం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సభ్యత్వ ఇన్చార్జి పొరుగండి నరసింహారావు మాట్లాడుతూ



నాలుగవ తేదీ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ప్రారంభించారని తెలిపారు. భారతదేశ ప్రగతి పథంలో నడవాలంటే అభివృద్ధి సంక్షేమం ప్రజల వద్దకు చేర్చడం భారతీయ జనతా పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ సాధిస్తున్న అభివృద్ధికి 8800002024 నెంబర్ కు మిస్ కాల్ ఇచ్చి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ప్రజలను ఆయన కోరారు. ఈ సమావేశంలో బిజెపి కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు, కార్యదర్శి రావూరి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు బండారు కేదార్నాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాలోని ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలి

గణనాధునికి బీసీ నేత భేరి రామచంద్రర్ యాదవ్ వేడుకోలు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: వివిధ ప్రాంతాలలో శ్రీ గణేష్ ని పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. గణనాథుడు కరుణ, కటాక్షం అందం మీద ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని, ఐక్యమత్యంతో జీవించాలని భగవంతుని వేడుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడడం వల్ల ఎందరో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి భగవంతుడు కరుణించి ఆ ఆపదలో నుంచి వారిని కాపాడాలని భగవంతుని "భేరి" వేడుకుంటూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, మణికంఠ, ఎన్ ఎన్ రెడ్డి టైలర్ షాప్ సప్రైటర్ కుశలసింహారెడ్డి, మౌలానా, హరికృష్ణ చారి, సాయి, రాజు, అశోక్, రెడ్డి కాలనీ సురభి కాలనీ శివాలయంలో బెస్త వెంకటస్వామి కుమారుడు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బాధితులందరికీ నిత్యవసర సరుకులు అందేలా చుడండి - ఎమ్మెల్యే వసంత

■ ఎంపి కేశినేని చిన్ని తో కలిసి జి.కొండూరు లో నిత్యవసర సరుకులు పంపిణి ని పరిశీలించిన కృష్ణప్రసాద్



**జి.కొండూరు సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:బాధితులందరికీ నిత్యవసర సరుకులు అందేలా చూడాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో స్థానిక టీడీపీ నాయకుల పర్యవేక్షణలో గురువారం వరద బాధితులు,వైట్ రేషన్ కార్డు వినియోగదారులకు ఉచితంగా అందజేస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ గురువారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే తహాశీల్దార్ సి హెచ్ వెంకటేశ్వర్లు,పిడిఎస్ డిటి మాధవి లత ను ఇండెంట్ గురించి అడిగి తెలుసుకు న్నారు. మండల వ్యాప్తంగా నిత్యవసర సరుకులు కిట్లు ఎన్ని వచ్చాయి, ఇప్పటివరకు ఎంత మంది కి డిస్ట్రిబ్యూషన్ చేశారు, సరుకులు అందరికీ అందేలా చూడాలని ఆదేశించారు



.మండల వ్యాప్తంగా మొత్తం 9 గ్రామ సచివాలయాల పరిధిలో 12,918 మంది కి సరుకులు ఎలాట్ జరిగిందని,మొదటి రోజు 2663 మందికి పంపిణీ చేయడం జరిగిందని తహాశీల్దార్ తెలిపారు. జి.కొండూరు గ్రామంలో మొత్తం 2563 వినియోగదా రులకు నిత్యవసర సరుకుల కిట్లు ఎలాట్ కాగ, మొదటి రోజు 550 మంది కి మాత్రమే మ్యాపింగ్ అయ్యిందని తెలిపారు. మిగిలిన వారికి రేపు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కి తెలిపారు. ఏ ఒక్క బాధితుడు తనకు నిత్యావసరాలు అందలేదని ఫిర్యాదు రాకుండా పక్కాగా పంపిణీ జరగాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అధికారులకు సూచించారు అక్కడ వరద బాధితులకు ఆలస్యం కాకుండా, లబ్దిదారులు ఎక్కువసేపు వేచియుండకుండా సరుకుల పంపిణీ ప్రక్రియ వేగంగా ఎలా ముగించాలో అధికార యంత్రాంగానికి, నాయకులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వివరించారు. వరద బాధితులకు సాయం అందించ డంలో కృషి చేసిన ప్రభుత్వ యంత్రాంగా న్ని, స్థానిక టీడీపీ నాయకులను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అభినందనందిం చారు. అనంతరం వరద బాధితులతో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుంద ని అందరికీ సరుకులు అందుతాయని భరోసా కల్పించారు. ఈ నిత్యవసర సరుకుల కిట్ లో 25కిలోల బియ్యం,2 కిలోల ఉల్లిపాయలు,2 కిలోల బంగాళ దుంప లు, ఒక కిలో కందిపప్పు,ఒక కిలో చక్కెర(పంచదార) చొప్పున అందజేశా రు. సరుకులు తీసుకునేందుకు వినియో గ దారులు పెద్ద ఎత్తున కమ్యూనిటీహాల్ కు తరలివచ్చారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు దగ్గరుండి ఎవరికి ఇబ్బంది కలగకుండా రెవిన్యూ అధికారులు, పోలీసులు,ఎం ఎస్ కె లు,రేషన్ డీలర్ల సహకారంతో క్యూ లైన్ లో ఉన్న వినియోగదారులకు సరుకులు అందజే శారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ నూతులపాటి బాల,మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, మైలవరం ఏఎంసీ మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు,అంకెం సురేష్, అంకెం ఇందిరా ప్రియదర్శిని, గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటే శ్వరరావు(బుల్లి),టీడీపీ నాయకులు బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పటాపంచల నరసింహారావు,బూరుసు శివ, గరికపాటి జైపాల్,నీటి సంఘం సభ్యులు బాదినేని సీతారామ రాజు, బడుగు రమేష్,వుయ్యూరు చంద్రశేఖర్, బెజవాడ గణపతి,పజ్జూరు శ్రీనివాసరా వు(తాపీ మేస్త్రి),బేతపూడి చిన నరసయ్య,నక్కనబోయిన తిరుపతిరా వు(ఎన్టీఆర్), ఉయ్యూరు రమణ, భట్టిప్రోలు నాగేంద్ర, పజ్జూరు వెంకట స్వామి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిస్వార్థపు రైతులపై స్వార్ధపు షరతులు ఏమిటి!!

■ క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతు రుణం మాఫీ చేయాలి ■ ఎన్నికల హామీలు కేవలం మాటలకే పరిమితమా? ■ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దవల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**నిస్వార్థపు రైతులపై స్వార్ధపు షరతులు ఏమిటి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటనలో రైతు రుణమాఫీపై జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందించే వివరాలను తెలిపారు చందర్. క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతు రుణం మాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ, ఎన్నికల హామీలు కేవలం మాటలకే పరిమితమా? అని పార్టీ తరఫున ప్రశ్నిస్తూ 14వ తేదీ శనివారం రోజున మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ పెద్దపల్లి శాసనసభ్యులు మనోహర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి జిల్లా కలెక్టరుకు రిప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు ప్రకటనలో వివరాలు తెలిపారు.

# స్వచ్ఛత హి ప్రతి ఒక్కరూ జీవన విధానంగా అలవర్చుకోవాలి

**అమలాపురం సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జీవన విధానంగా మార్పు చేసుకోవాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివిధ జిల్లాల కలెక్టర్లు ఆర్డబ్ల్యూఎస్,వైద్య ఆరోగ్య, పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈనెల 14 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించ నున్న పదవ విడత స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణ గూర్చి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మాలు నిర్వహించాలని ఆదేశించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ పక్షోత్సవాలలో విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు కార్మికులకు ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సత్కరించాలన్నారు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల ప్రకారం స్వచ్ఛత హీ సేవ కార్యక్ర మాలను ఈనెల 14వ తేదీన కార్యక్రమాన్ని ప్రారంభించాలని, 14 వ తేదీ నుండి 17వ తేదీ వరకు సన్నద్ధత కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఈనెల 17వ తేదీ నుంచి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద మున్సి పల్, గ్రామ స్థాయి లో, స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను మొదలు పెట్టి శ్రమదానం కార్యక్రమాలు చేపటాలన్నారు స్వచ్ఛ మైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. దుకాణాల సముదాయం చుట్టు పక్కల శ్రమదానం చేసి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర సామగ్రిని డంపింగ్ యార్డుకు తరలించాల న్నారు. సంక్షేమ పథకాల నిర్వహణలో సంతృప్తి చెందేవిధానం మాదిరిగా పారిశుధ్య కార్మికుల భద్రత, శ్రేయస్సును పెంచడానికి, వారికి సామాజిక రక్షణకు ఈ పక్షోత్సవాలు దోహదపడతాయ న్నారు. వినూత్నమై న, ప్రత్యేకమైన అవగాహన పద్ధతులతో చెత్తకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడుతుం డటంతో ఈపక్షం రోజుల్లో స్వచ్ఛత మరింతగా మెరుగు పడుతుందన్నారు. స్వచ్ఛంద, శ్రమదానం స్ఫూర్తితో బస్టాండ్లు, రైల్వేస్టేషన్ లు, బీచ్ లు, పర్యాటక ప్రదేశాలు చారిత్రక కట్టడాలు,వారసత్వ ప్రదేశా లు, నదీ తీరాలు, ఘాట్లు, మురుగు కాలువలు,నాలాలు వంటి కార్యాలయాలు,బహిరంగ ప్రదేశాల్లో అన్ని ముఖ్యమైన ప్రదేశాల నుండి చెత్తను తొలగించడం,వారసత్వ



వ్యర్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ ను పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సామూహిక పరిశుభ్రతా కార్యక్రమాలు వంటి వివిధ కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది పౌరుల భాగస్వామ్యాన్ని సమీకరించాలని ఈ పక్షోత్సవం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పౌరుల జీవన విధానంలో కూడా స్వచ్ఛత ఒక మౌలిక విధానంగా మారాల్సిన అవసరం ఉంద న్నారు. నగరాలు పట్టణాలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలనే లక్ష్యంతో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలను ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం ద్వారా స్వచ్ఛ త హి కోసం మనల్ని మనం అంకి తం చేసుకోవాలన్నారు. రెండువారాలపాటు చాలా చురుగ్గా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ విషయమై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు గ్రామ స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలన్నారు. .సఫారీ కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ప్రక్రియను, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు పూర్తిగా పర్యవేక్షించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కీటక జనిత వ్యాధుల నియంత్రణ చర్యలు దోమల నివారణ చర్యలతో పాటు పారిశుద్ధ్యం,హానికర వ్యర్థాలు మూలంగా ప్రబలే వ్యాధులు, ఆరోగ్య భద్రతపై అవగాహనను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ కె వి ఆర్ పి బీ ప్రసాద్,జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, ఆర్డబ్ల్యూ ఎస్ఎస్ సురేంద్రబాబు,జిల్లా పంచాయతీ అధికారి డి. రాంబాబు,సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతుల అధికారి పి.జ్యోతిలక్ష్మి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ వాహనాలతో కాలుష్యం నివారించవచ్చు

■ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత సునీల్ రెడ్డి



**కాకినాడ సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత సుశీల్ రెడ్డి కాకినాడలో పర్యటించారు. ఈ సందర్భంగా కాకినాడలో సరోవర్ పోర్టుకోలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలో వాహనాల వినియోగం ఎక్కువ కావడంవలన కాలుష్యం అధికంగా పెరిగి మానవాళి అనేక ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ మానవాళి మనుగడకు కాలుష్య నివారణలో భాగంగా విద్యుత్ వాహనాలు అనగా ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్,ఎలక్ట్రికల్ కార్లు వాడాలని విజ్ఞపించారు. ఈ సందర్భంగా హోటల్ జనరల్ మేనేజర్ రాజేష్ రామస్వామి మాట్లాడుతూ ఇటువంటి ఉన్నతమైన వ్యక్తులకు వసతి కల్పించడం మేము చాలా సంతోషంగా భావిస్తున్నామని సునీల్ రెడ్డి సూచించినట్లు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్స్ ,కార్లు వాడి భారతదేశాన్ని కాలుష్యం నుంచి కాపాడాలని ఆయన కోరారు.

# పౌష్టికాహారం తోనే రక్తహీనత దూరం



**మచిలీపట్నం సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శారదా నగర్ సెక్టార్ లో దేశాయిపేట గడ్డి బజారుఅంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ సీడీపీవో గ్లోరి సూపర్వైజర్ జీ.వెంకటేశ్వరమ్మఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో గ్లోరి మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెలలో జరిగే పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా గర్భవతులు మరియు బాలింతలు తీసుకోవలసిన పౌష్టికాహారం రక్తహీనత గురించి వారికి ఆరోగ్య జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో గ్లోరి శారదానగర్ సెక్టార్ సూపర్వైజర్ జీ.వెంకటేశ్వరమ్మదేశాయి పేట గడ్డి బజారు చింతగుంట పాలెం కలేకాన్పేట సెంటర్ అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఏ.యన్.యమ్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు దుప్పట్లు,టీ షర్ట్స్ పంపిణీ

**మైలవరం సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో వరద ముంపుకు గురై ఇళ్ళు నీటమునిగి నిరాశ్రయులైన చంద్రబాబు నగర్, బైపాస్ రోడ్ లోని 100 నిరుపేద కుటుంబాల వారికి గురువారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు కళాశాల



ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. ఎయిర్ కామ్ రెఫ్రిజరేషన్ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ ఎస్. పద్మావతి సౌజన్యంతో 100 టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి డా.బి.శివ హరిప్రసాద్ మాట్లాడుతూ అకస్మాతుగా వచ్చిన వరద కారణంగా సర్వం కోల్పోయిన పేదలకు లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వారి ఆధ్వర్యంలో ఈ సహాయం చేయడం జరిగిందని తెలిపారు. దుప్పట్లు, టీ షర్ట్స్ అందుకున్న మహిళలు, వృద్ధులు, పిల్లలు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎల్. నరేంద్ర, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరంజీవి ఫ్యాన్స్ వాడరేవు గణేష్ జయంతి సందర్భంగా.. అన్నా క్యాంటీన్ వద్ద ఉచితంగా టోకెన్లు పంపిణీ



**గుడివాడ సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:: గుడివాడ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ వాడరేవు గణేష్ జయంతి కార్యక్రమాలను కుటుంబ సభ్యులు మరియు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ వద్ద ఉచితంగా టోకెన్లు పంపిణీ చేశారు. ముందుగా మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరాం, టిడిపి జనసేన మరియు చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు గణేష్ జయంతి కేక్ కట్ చేశారు. చిరంజీవి అభిమాన సంఘాల అధ్యక్షుడిగా పదిమందికి మేలు చేసేలా వాడరేవు గణేష్ చేసిన సేవా కార్యక్రమాలు ఎనలేనివని బలరాం కొనియాడారు. గణేష్ భౌతికంగా మా మధ్య లేకపోయినా.. మా మనసుల్లో ఎన్నటికీ నిలిచే ఉంటారని చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ వద్ద 350 టికెట్లను గణేష్ కుటుంబ సభ్యులు మరియు మిత్రులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కోన కేశవ, వాడరేవు రఘు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చిరంజీవి యువత అధ్యక్షుడు ఎంఎంకె, మాజీ కౌన్సిలర్ సానా భోగేశ్వరరావు, సింహాద్రి రాంబాబు, కొండారెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం,జి.కొండూరు గ్రామంలోని మండల పరిషత్ కమ్యూనిటీ హాల్ వద్ద నిత్యావసర సరుకుల కోసం గురువారం బారులుతీరిన వరద బాధితులు, రేషన్ కార్డు వినియోగదారులు

**వార్త ప్రభ ప్రతినిధి–జి.కొండూరు**

## హిందూ సేన యూత్ అసోసియేషన్ వారి గణనాధుని దర్శించుకున్న... ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ 115 డివిజన్ ముస్కిపెట్ కాలనీ లో హిందూ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల యానివర్సరీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ సేన యూత్ అసోసియేషన్ కమిటీ అన్నదాన కార్యక్రమం ఆహ్వానం మేరకు విగ్నేశ్వరుని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, రవికాంత్, ప్రదిప్, సాయి, వాసు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

## బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించండి

– అడిషనల్ కలెక్టర్ కు బిజెపి నాయకుల వినతి



**దుండిగల్ సెప్టెంబర్ 12 (వార్తాప్రభ) :** బౌరంపేట్ గవర్నమెంట్ స్కూల్ కి ప్రభుత్వ స్థలం కేటాయించాలని గురువారం బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, ఆకుల సతీష్,గోనె మల్లారెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి అరుణ్ రావు కలిసి అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఫిర్యాదు పత్రంలో తెలిపిన వివరాలు ప్రస్తుతం ఉన్న అర్ధ ఎకరంలో ఉన్న స్కూలు సరిపోవడం లేదని, అదేవిధంగా సరైన వసతులు కూడా లేవని, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలతొ కలిపి 800 మంది పైనే విద్యార్థులు ఉన్నారని తెలిపారు. స్కూలుకి ప్రస్తుతం ఉన్న ప్లేగ్రౌండ్ సరిపోనందున బౌరంపేట లో ఏదేని ప్రభుత్వ (166,472,సర్వే నంబర్స్ లలో) ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంలో పాఠశాల భవనం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరారు. ఇందుకు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి డిఈవో కలిసి మరొక లెటర్ ఇస్తే తప్పకుండా స్థలాన్ని కేటాయిస్తా మని హామీ ఇచ్చారు.

## మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఎన్.వి రామకృష్ణారావు కు ఘన నివాళులర్పించిన రోటరీక్లబ్ ఆఫ్ గుడివాడ





**గుడివాడ : సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ రోటరీ క్లబ్ చరిత్రలో తాను అందించిన సేవల ద్వారా విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న రోటరీ క్లబ్ కౌన్సిలర్, మాజీ అసిస్టెంట్ గవర్నర్ నిమ్మగడ్డ వెంకట రామకృష్ణరావు అందించిన సేవలు రొటేరియన్స్‌కు స్ఫూర్తిదాయకం మరియు మార్గదర్శకమని రోటరీ క్లబ్ నేతలు నివాళులర్పించారు. ఇటీవల కన్నుమూసిన రామకృష్ణారావు సంతాప సభను బుధవారం జి.వి. పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్ లో క్లబ్ అధ్యక్షులు టి.ఎన్ రాజశేఖర్ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సభలో రోటరీ నేతలు పలువురు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యునిగా చేరి గత 27 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండ.. కార్యదర్శిగా, అధ్యక్షునిగా,డిస్టిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ గా నాలుగు పర్యాయాలు ఎంపికై పలు సేవా కార్యక్రమాలు అందించారనీ కొనియాడారు. అలాగే రోటరీ జిల్లా 3020 లో కూడా అనేక పదవులతో జిల్లా స్థాయిలో సేవలందించారు. ముఖ్యంగా రోటరీ క్లబ్ అభివృద్ధికి భారీ విరాళాలు ఇచ్చి మేజర్ డోనర్ లెవల్ -1 పతకం పొందారనీ కొనియాడారు. వై. రెడ్డియ్య చౌదరి, బలుసు శంకరరావు, ముళ్ళపూడి రమణమూర్తి, పొన్నూరు రామకృష్ణ, ఎవిఎన్ మారుతీ కుమార్, గుళ్లపల్లి కిరణ్‌బాబు, ఎం. చిన్నకుమారి, గన్నమనేని వెంకటేశ్వరరావు, తుమ్మల శివాజీ కుటుంబరావు మరియు పలువురు రొటేరియన్లు ఇడిఎస్ శంకర్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, ప్రకాష్ నగర్, డోరు.నెం. 77-14/1-11రు కాపురస్తురాలు మోహనరావు దర్శనపు గారి భార్య దర్శనపు పుష్పావతి అను నేను ది.01-09-2024వ తేదీన విజయవాడకు వచ్చిన వరదలో పాస్‌పోర్టు నెం. ఎన్9548001, విశాఖపట్నంలో ది. 04-07-2016లో జారీచేయబడిన పాస్‌పోర్టు మరియు ఇతర సర్టిఫికేట్లు బ్యాగులో పెట్టి బల్లమీద ఉంచియుండగా వరదలో కొట్టుకుపోయినవి. పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాసుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

సెల్ నెం. **7989338907, 9848269147**


# పిల్లలందరికీ మంచి పోషకాహారాన్ని అందించాలి

## ఐసిడిఎస్ సిడిపిఓ పి.ఆర్. ప్రదీప

**చంద్రగిరి : సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో జరుపబడే "జాతీయ పోషణ మాసోత్సవాలు" లో భాగంగా చంద్రగిరిలోని ఐసిడిఎస్ మరియు మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ (ఎం.ఆర్.హెచ్.ఆర్.యు) ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ధర్మరాజుల గుడి అంగన్వాడీ కేంద్రంలో "పోషకాహార ఆవశ్యకత" అవగాహన కార్యక్రమం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఐసిడిఎస్ సిడిపిఓ పి ఆర్ ప్రదీప మాట్లాడుతూ ప్రతి కుటుంబము పోషణ పై అవగాహన పెంచుకోవాలని చిరుధాన్యాలు, ఆకుకూరలు, కాయగూరలు విరివిగా తీసుకోవాలని పిల్లలందరికీ మంచి పోషకాహారాన్ని అందించి పిల్లల పోషణస్థితిని మెరుగుపరచడంలో తల్లులు మరియు అంగన్వాడి కార్యకర్తలు ప్రముఖ పాత్ర వహించాలని తెలియజేశారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ టి నాగమణి మాట్లాడుతూ కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, నవజాత శిశువులు మరియు చిన్న పిల్లలకు ఇవ్వవలసిన పోషకాహారాన్ని మరియు పోషకాహార లోపం వలన కలిగే వ్యాధుల గురించి, పిల్లల ఎదుగుదల లో వచ్చే లోపాల గురించి తెలియజేశారు. ఆర్.హెచ్.ఆర్.యు శాస్త్రవేత్తలు డా. జి. వెన్నెల సాహితి



మాట్లాడుతూ ఆహార పద్ధతులలో తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు గురించి వివరిస్తూ పిల్లలను బిస్కెట్లు, చాక్లెట్లు మరియు జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలని, ఎక్కువగా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. పిల్లలకు మరియు పెద్దలకు వచ్చే ఆరోగ్య సమస్యలలో చాలా వరకు నివారణోపాయాలు వంటింట్లోనే ఉంటాయని, అందువలన మన వంటిల్లే ప్రాథమిక వైద్యశాల వంటిదని సోదాహరణంగా వివరించారు. డా. యు.వి. ప్రసాద్ మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, దుంపలు, కొన్ని రకాల మసాలా దినుసులు, పప్పులు, పాలు, పండ్లు వంటివి తప్పనిసరిగా సమృద్ధిగా తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. విటమిన్లు, ఖనిజ లవణాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల గురించి జాతీయ పోషకాహార సంస్థ తమ పరిశోధనల ద్వారా తెలియజేసిన ఫలితాలను గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.హెచ్.ఆర్.యు. అడ్మిన్ వాసుదేవ, అంగన్వాడీ కార్యకర్తలు శోభారాణి, కమల, జయలక్ష్మి, జమున ,సుభాషిని ,శోభారాణి ,గర్భవతులు, బాలింతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత, ప్రముఖ న్యాయవాది రాయపూడిపై ఎస్సీ, ఎస్టీ కేసు కొట్టివేత.



**చల్లపల్లి / అవనిగడ్డ: సెప్టెంబర్ 12(వార్తాప్రభ ప్రతినిధి)** ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది రాయపూడి వేణుగోపాల్ రావుపై గతంలో నమోదైన కేసును విచారణ అనంతరం కొట్టివేస్తూ మచిలీపట్నం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు వెలువరించారు. 2017లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైన ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రజలకు ,గర్భిణీ స్త్రీలకు సరైన వైద్యం లభించడం లేదని సరిపడినంత మంది డాక్టర్లు, మందులు లేవని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి అని 2017 ఫిబ్రవరి మూడో తారీకు నుండి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ ముందు జనసేన పార్టీ తరపున రాయపూడి వేణుగోపాల్ రావు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు . రాయపూడి చేపట్టిన దీక్షకు దీక్షకు ప్రజా మద్దతు లభించడంతో అప్పటి మెడికల్ సూపర్నెంట్ ఫిర్యాదుతో పోలీసులు దీక్షను భగ్నం చేశారు. అనంతరం అనేక పర్యాయాలు అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రజలకు సరైన వైద్యం అందించండి అని పలు సందర్భాలలో ధర్నాలు ,నిరసనలు ప్రజల సహకారంతో జనసేన పార్టీ తరపున రాయపూడి పోరుబాట పట్టారు. అదే తరుణంలో 11 -5 -2017న కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న మద్దాల రాఘవేంద్రరావు(14) అనే విద్యార్థి ఆటో యాక్సిడెంట్ లో గాయపడి, అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో జాయిన్ అవ్వడం జరిగింది. సరైన సమయంలో 108 లేకపోవడం వలన ఆ విద్యార్థి దాదాపు నాలుగు గంటలు మృత్యువుతో పోరాడి హాస్పటల్లో మృతి చెందాడు. మృతుడు రాఘవేందర్రావు తల్లిని పరామర్శించే క్రమంలో 108 కి డబ్బులు చెల్లించాలని అడిగారని భర్త లేని నేను ఆ డబ్బులు చెల్లించ లేకపోవడం వల్ల నా కొడుకుని పోగొట్టుకున్నాను అని కన్నీళ్లపర్యంతమయడంతో రాయపూడి ఇతర రాజకీయ పార్టీ నాయకులు కలిసి 12-5-2017 న విద్యార్థి మద్దాల రాఘవేంద్రరావు మరణానికి కారణం అయిన వారి పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని ధర్నా చేశారు . ఈక్రమంలో హాస్పిటల్ సూపర్నెంట్గా పని చేస్తున్న కృష్ణ దొర ,సిబ్బంది కలిసి 14 -5 -2017 న రాయపూడి వేణుగోపాల్ పై ఎస్సీ,ఎస్టీ ఆక్ట్ కేసు పెట్టడం జరిగింది. ఈ కేసులో సుమారు 50 మంది వరకూ పోలీసులు మోహరించి ఇంట్లో ఉన్న రాయపూడిని అరెస్టు చేశారు. ఈ కేసులో రాయపూడి 20 రోజులు జ్యూడిషల్ రిమాండ్ లో ఉన్నారు. రాయపూడి నిర్బంధాన్ని నిరశిస్తూ న్యాయవాదులు బాయ్ కాట్ చేసి ఆయనకు మద్దతుగా నిలువగా కక్షసాధింపునకు తనపై అక్రమంగా కేసు బనాయించారని అప్పట్లో రాయపూడి ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాల నేతలు, వివిధ వర్గాల ప్రజలు రాయపూడి వేణుగోపాల్ కు పెద్ద ఎత్తున సంఘీభావంగా నిలిచారు. మచిలీపట్నం పదో నెంబర్ అదనపు జిల్లా కోర్టులో విచారణ జరిగిన ఈకేసులో, సాక్షులను విచారించి రాయపూడి వేణుగోపాల్ పై నేరం రుజువు కాకపోవటంతో న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ తీర్పును వెలువరించారు. అప్పట్లో స్థానికంగాను , రాజకీయ వర్గాల్లో కలకలంరేకెత్తించిన ఈ కేసులో రాయపూడి వేణుగోపాల్ తరపున మచిలీపట్నం కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ వాదనలు వినిపించారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఏకత్వా విద్యార్థులు ఎంపిక




**వీరుల పాడు సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిపాటి వెంకట లోహిత్, కనకపుడి అభిషేక్, తాళ్ల లోహితాశ్వ, సురవరపు శ్రీమంత్ రెడ్డి రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ గత నెలలో విజయవాడ నగరంలోని వివేకానంద పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి యోగాసనా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపర్చి విజేతలుగా నిలిచారని చెప్పారు. వీరు సెప్టెంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నం జిల్లాలోని భీమిలిలో జరగబోయే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు జిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు .అనంతరం పాఠశాల డైరెక్టర్ మనోజ్ అమరనేని మాట్లాడుతూ, తమ పాఠశాల యొక్క ఉద్దేశం విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు విద్యార్థులలో అంతర్లీనమైన వివిధ రకాల ప్రతిభను వెలికి తీసి వారిని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తామన్నారు . విద్యార్థులు చిన్న వయసు నుండే అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. విద్యార్థులకు అందుకు అవసరమైన ఉత్తమ శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడిని మనోజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని, వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య సాంబశివన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా ప్రజల నష్టాన్ని గుర్తించండి.. వారిని ఆదుకోండి - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**వరద ముంపు గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన.. నందివాడ మండలంలో కోట్లాది రూపాయల ఆస్థి.. వేలాది ఎకరాల పంట నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాము..**



**గుడివాడ సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలో నందివాడ మండలం లోని వరద ముంపు గ్రామాల్లో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి కేంద్ర ప్రభుత్వ బృంద సభ్యులు బుధవారం సాయంత్రం పర్యటించారు. జొన్నపాడు నుండి ప్రత్యేక బస్సులో పూర్తిస్థాయిలో ముంపునకు గురైన పుట్టగుంట వంతెన వద్దకు వెళ్లిన కేంద్ర బృంద సభ్యులు అక్కడి పరిస్థితిని గమనించి.. కలెక్టర్ బాలాజీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి నేతలతో కలిసి బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని ముంపు గ్రామాల్లోనీ వరద నష్టాన్ని పరిశీలించారు. కేంద్ర బృంద సభ్యులకు గత వారం రోజులుగా వస్తున్న వరదతో.. మండలంలోనీ పలు గ్రామాల ప్రజల నష్టాన్ని, సర్వం కోల్పోయి ప్రజలు పడుతున్న కష్టాన్ని ఎమ్మెల్యే రాము వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వరద ప్రభావంతో గుడివాడ నియోజకవర్గంలో ప్రజలు మరియు రైతులు పడుతున్న కష్టాలను కేంద్ర బృంద సభ్యులకు వివరించినట్లు తెలియచేశారు. మనసున్న సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేలా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కేంద్ర బృంద సభ్యులు అనిల్ సుబ్రమణియం సంయుక్త కార్యదర్శి, (ఐఎస్-1 & సిఎస్ ), కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాకేష్ కుమార్ చీఫ్ ఇంజనీర్ కేంద్ర రోడ్డు రవాణా హైవేస్ మంత్రిత్వ శాఖ, డాక్టర్ ఎస్ వి ఎస్ పి శర్మ, సైంటిస్ట్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, మరియు మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి



**నిజాంపేట్ సెప్టెంబర్ 12 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుధాకర్, ప్రదీప్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సత్తిరెడ్డి, వెంకటేష్ ,ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు నవీన్, రాంచందర్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు గుండెపోటుతో మృతి



**వీరులపాడు, సెప్టెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నరసింహారావు పాలెం గ్రామంలో షేక్ నాగుల్ కౌలు రైతు ఆరు ఎకరాలు కవులు తీసుకొని పత్తి పంట సాగు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట బాగా దెబ్బతింది. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు కూడా వస్తాయా లేదని బాధపడుతూ ఉండే వాడు. కౌలుకి తీసుకొని వ్యవసాయ భూముల్లోనే భార్యాభర్తల ఇద్దరూ వ్యవసాయ పనులు చేస్తూ ఉండే వారు. బుధవారం నాడు పత్తి పంటకు పది కట్టల ఎరువులు పత్తి పొలానికి ఎదుగుదల కోసం ఏర్పాటు చేశాడని భార్య ఆశ కన్నీరు మున్నూరుతో రోదిస్తుంది. వర్షాలకు పత్తి పంట ఎర్రబారటంతో షేక్ నాగులు స్వయంగానే పురుగుమందు పిచికారి చేశారని గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు. వర్షాలు పత్తి పంటకు పెట్టిన పెట్టుబడే వాడు రావని మనస్తాత్వంతో గుండెపోటు రావటంతో మృతి చెందారు. మృతునికి తల్లిదండ్రులతోపాటు భార్య, కుమార్తె ఉన్నారు. పకృతి వైపరీత్యాల వల్ల రైతులు పెట్టుబడులు కూడా రావని మనస్థాపనతో ఉన్నారని నష్టపోయిన రైతుల్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కౌలు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. నాగు లాగ మరో రైతు బలి కాకూడదని రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు

## వరద బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణీ చేసిన కోగంటి



**కంచికచర్ల సెప్టెంబర్ 12 వార్తా ప్రభ ప్రతినిధి** వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత నిస్తున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలిపారు. కంచికచర్ల మండల పరిధిలోని కొత్తపేట, గని ఆత్కూరు ,కునికినపాడు, మున్నలూరు, ఎస్ అమర వరం, వేములపల్లి, మొగులూరు,పెండ్యాల, గ్రామంలో వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువుల కిట్లను కోగంటి బాబు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ ఎవరుఅదేర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు కోగంటి తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కొంగర మురళి షేక్ ఇబ్రహీం కంచికచర్ల తాసిల్దార్ జాహ్నవి జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు మోరకొండ ఏడుకొండలు ఎంపీటీసీ సభ్యులు వెంపరాల వెంకటేశ్వరావు, వెలగ నరసింహారావు తెళ్ళ నరసింహారావు వేలగ తిరుపతిరావు షేక్ ఇస్మాయిల్ వెలగా నరసయ్య, తెళ్ళ వెంకట్రావు గుదే నరేష్, గంధం రామ్మూర్తి షేక్ సైదా ము క్కపాటి నరసింహారావు తేలప్రోలు రమణయ్య షేక్ షబ్బీర్, వీఆర్వో కాంతారావు పంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188